# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- మొదట చప్పన. నడుమ పుల్లన. కొసన కమ్మన?

  **- పాలు, పెరుగు, నెయ్యి**
- అడవిలో పుట్టాను.. నల్లగా అయ్యాను! ఇంటికి వచ్చాను.. ఎర్రగా మారాను! తొట్టిలో పడ్డాను.. తెల్లగా మారాను?

  **- బొగ్గు**
- ఎర్రని చెట్టు! నీళ్లు పోశారంటే చస్తుంది!!?

  **- అగ్ని**

## పెద్దల మాట



సత్యం శాశ్వతమైంది. సత్యమే పలకడం వల్ల మనిషి గౌరవం పెంచుతూ, మానవత్వ విలువలను కాపాడిన వారవుతాం.

**- మహాత్మా గాంధీ.**



**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## కనుక్కోండి



**నస్రుద్దీన్** గాడిదికి నస్రుద్దీన్ మీద మాటిమాటికి కోపమత్తంది. ఇరాం లేకుంట ముల్లెలు మూటలు మోపిత్తండు. ఎట్లనన్న నస్రుద్దీన్‌ను పరేషాన్ జెయ్యాల్నునుకొని మోక కోసం సూడవట్టింది. అంతట్లకే ఒకపారి పక్కూరికెల్లి ఉప్పు బత్తలు దెచ్చే పని వట్టుకున్నడు నస్రుద్దీన్! గాడిది ఈపుమీద నాలుగు బత్తాలేసుకొని రావట్టిండు. పాపం.. గా బత్తాల బరువుకు గాడిది తాయిమాయి గావట్టింది. అంతట్లకే ఆగు అడ్డమచ్చింది. గా నీళ్లల్ల గాడిది మెల్లమెల్లగ నడుసుకుంట రావట్టింది. నీళ్లకు తడిసి.. బత్తాల్లున్న ఉప్పంత కరిగివోయింది. దాని పానం అల్కగైంది. లోపల్లోపల మస్తుగ నవ్వుకున్నది గాడిది. మల్లోపారి పక్కూరికెల్లి ఉన్ని సంచులు దెచ్చే పనివడ్డది. ఎప్పటి తీర్గనే గాడిదిమీద నాలుగు బత్తాలేసుకొని నడువ వట్టిండు నస్రుద్దీన్. అంతట్లకే ఆగచ్చింది. 'ముంగట జేసినట్టే మల్ల జేత్తే.. సంచుల్ల సామానంత కరిగిపోయి పానం అల్కగైతది!' అనుకుంట.. మెల్లమెల్లగ సంచులన్నీ మునిగేతీర్గ అంగింది. దాంతోని ఉన్ని పోగుల్ల నీళ్లు జేరినయి. సంచుల బరువు పెరిగి.. గాడిది నడ్డిరిగి అమాంతం కూలవడ్డది. గది సూశిన నస్రుద్దీన్.. నవ్వుకుంట రాగం దీయవట్టిండు.

# గాడిది దిమాక్

హిందీ కథ

...✍ పత్తిపాక మోహన్



## పూరించండి



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

M T O T O A

## మీకు తెలుసా?



**దూర ప్రాంతాలకు** వెళ్లే వారు స్లీపర్ బస్సులను ఆశ్రయిస్తుంటారు. వీటిలో పడుకొని ప్రయాణించే వెసులుబాటు ఉంటుంది కాబట్టి. అయితే, ఈ రకం బస్సులను యూరప్ దేశాల్లో 'బ్యాండ్ బస్సులు' అని పిలుస్తారు. ఎందుకంటే.. సంగీత కచేరీలు నిర్వహించే బ్యాండ్‌లు ఎక్కడికైనా వెళ్లాలంటే.. ఈ బస్సులనే ఉపయోగిస్తాయి.

## టంగ్ ట్విస్టర్స్

Where're the socks for soldiers sister Suzie sews?

## పద్యం - భావం

**పాలు పంచదార పాపర పండ్లలోఁ**
**జాల బోసి వండఁ జవికిరాదు**
**కుటిల మానవులకు గుణమేల కల్గురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** చేదుగా ఉండే పండ్లలో పాలు, పంచదార పోసి వంట చేసినప్పటికీ.. ఆ పండ్లకు ఉండే చేదు గుణం మాత్రం పోదు. అలాగే, కుటిలబుద్ధి ఉన్నవాడికి ఎన్ని మంచి మాటలు చెప్పినా.. వాడు తన దుర్గుణాలను వీడడు.